తమ్ముడి భార్యపై
మనసుపడిన
ఆ అన్నయ్యకు
తెలిసిన నిజం?

# ఆశ చావని మనిషి

యస్. వివేకానంద కథ

అప్పుడే ఇంట్లోకి అడుగుపెట్టిన భర్తను చూచి 'ఏమండోయ్... మీకు వుత్తరం వచ్చింది' అంది లలిత.

"ఆఫీసులో చాకిరీ చేసి చేసి అలిసిపోయి కొంప చేరుకున్న భర్తకు ఓ గ్లాసెడు మంచినీళ్ళో... ఓ కప్పు వేడికాఫీవో అందించాల్సిందిపోయి... ఇంట్లోకి అడుగుపెట్టగానే టెలిగ్రాం వచ్చిందనో... వుత్తరం వచ్చిందనో... ఎవరో చచ్చారనో... అంటూ మాట్లాడటం ఏమీ బాగోలేదు..." ఈజీ చైర్లో నడుము వాలుస్తూ చిరాకుపడ్డాడు వాసుదేవరావు.

"పరేలెద్దురూ సంబరం!... ఇరవైయ్యేళ్ళు కలిసి మీతో కాపురం చేశాక కూడా ఇంకా మీ మురిపాలు నేనెక్కడ తీర్చను..." దీర్ఘాలు తీస్తూ వంటింట్లో కెళ్ళి కప్పులో కాఫీ పోసుకొచ్చి భర్తకు అందించింది లలిత.

భార్య అందించిన కప్పు అందుకుని కాఫీ చప్పరిస్తూ "ఏదీ ఆ వుత్తరం...?" అడిగేను.


పక్కగవున్న గూటిలో కవరు తెచ్చి అందించింది.

"నువ్వీ వుత్తరాన్ని చింపి చదవటం కూడా అయిందేమిటే?..." కనుబొమ్మలెగరేస్తూ అడిగేడు.

మారుమాట్లాడ లేదు లలిత.

"నీకు లక్షసార్లు చెప్పాను... ఇంటికి నా పేరున వుత్తరాలొస్తే చదవద్దూ అని... విసుక్కున్నాడు.

"నాకు తెలియకూడని రహస్యాలేముంటాయ్ గనక..." మూతి ముప్పై వంకర్లు



తిప్పింది.

"అయితే నేను చదవటం కూడా దేనికి? అందులో ఏం వ్రాసి వుందో... ఎవరు వ్రాశారో నువ్వే చెప్పరాదూ?" దెప్పి పొడుస్తూ మాట్లాడేడు.

"ఇంకెవరు?... మీ తమ్ముడు వ్రాశాడు!"

"ఏమిటి విశేషం...?"

"ఆ!... ఏముందీ?... ఎప్పుడూ వుండే భాగోతమే".

"అంటే...???"

"ఆయన గారితో వేగలేక మీ మరదలు పుట్టింటికి వెళ్ళిపోయిందట..."

"అయ్యో!... అలాగా..."

"ఇందులో జాలిపడాల్సిన దేముందీ? తాగొచ్చి రోజూ చావకొడుతుంటే ఏ ఆడది మాత్రం మొగుడితో కాపురం చేస్తుంది గనక...?"

"అంతా ప్రారబ్ధ ఖర్మ..." విషయం విన్న వాసుదేవరావు చేతిలో వుత్తరాన్ని ఆసాంతం చదివేడు బాధపడ్డాడు.

ఏళ్ళు గడుస్తున్నా తమ్ముడి ప్రవర్తనలో మార్పు రానందుకు... బార్యా భర్తల మధ్య అన్యోన్యత కరువైనందుకు నిత్యమూ బాధపడుతునే వున్నాడు వాసుదేవరావు.

తమ్ముడికి పెళ్ళయి పదేళ్ళు కావస్తున్నా... ఇద్దరి మధ్యా అవగాహన కొరవడటం... చీటికి మాటికి ఘర్షణ పడటం... కొట్టుకు చావటం... ఆ బాధ మర్చిపోవటానికవి

ుం...

ఇలా ఏళ్ళ తరబడి తాగుతూ పోతే మ్మడి ఆరోగ్యం ఏంకాను? వాడు పడే దెప్పటికి?

నీసం వాడికో బిడ్డ కలిగితేనైనా జీవితం బడుతుందని ఆశించాడు. ఎంతమం ాక్టర్లకు చూపించినా... ఎనిమందులు ా... మరదలికి సంతానం కలగకపోవట రో దురదృష్టం!

వర్నమెంటు ఆఫీసులో యల్డీసీ ఉద్యోగ ుకుంటున్న వాడికి సరిగ్గా ఇరవైయ్యే ండగావే పెళ్ళిక కూడా జరిగింది.

ెళ్ళి జరిగి ఆరు నెలలు తిరక్కముందే డు తాగుడు వ్యసనానికి లోనవటం ఎంతో బాధపడ్డాడు వాసుదేవరావు.

క్షణంగా భార్యతో కాపురం చేసుకుం కూడా తాగుడు వ్యసనానికి దిగటమే టూ అనేకసార్లు తమ్ముడ్ని మందలిం

ందుకు జవాబుగా అతడికంట్లో లోణి ? నీరు మాత్రమే చూడగలిగేడు వరావు.

ళ్ళి అయ్యేవరకు ఎలాంటి చెడు ల్లా తమ్ముడిలో లేవని తనకు సిగరెట్ తాగేవాడు కాదు. లు మూచేవాడు కాదు. పేకాట ాడు. తాగుడంటే ఏమిటో

ాంటిది... పెళ్ళి అయి భార్య ికి వచ్చింది మొదలు... తమ్ముడిలో ుగులు... బాధ చోటుచేసుకోవటం వకపోలేదు వాసుదేవరావు.

అసలు కారణం ఏమిటో చెప్పమని నిలదీసి తమ్ముడ్ని ఓ రోజు నిలదీసి ప్రశ్నించాడు.

'నన్ను క్షమించు అన్నయ్యా' అంటూ బావురుమన్నాడు బాబ్జి!

ఎన్నో విధాల నచ్చచెప్పాడు. పెద్ద వాడిగా మందలించాడు. కాని ప్రయోజనం లేకపోయింది.

"మీ తమ్ముడి కాపురంలో నిప్పులు పోసింది మీ మరదలు మహాతల్లి! ఎక్కడ్నించి దాపురించిందోగాని... పాపం... మరిదిగారిని వేధించుకు తింటోంది..." కొన్నాళ్ళు పోయాక లలిత అంది భర్తతో.

"అనవసరంగ నోరు పారేసుకోకు!"

"అంతేలెండి మీరు నా నోరైతే నొక్కగలరు కానీ... లోకం కోడై కూస్తోంది..." నోరు నొక్కుకుంది లలిత.

"అర్థం లేకుండా వాక్కు..." భార్యని మందలించబోయాడు వాసుదేవరావు.

"మరో వెర్రిబాగుల వాళ్ళు! మీ మరదలు పెళ్ళికాకముందు ఎవడితోనో లేచిపోయిందట!! ఆ విషయం దాచేసి గుట్టు చప్పుడు కాకుండా అమ్మాయిగారిని మీ తమ్ముడిగారికిచ్చి కట్టబెట్టారు... అంతే! "

వాసుదేవరావు నెత్తిన పిడుగుపడ్డట్టయింది. తన చెవులను తానే నమ్మలేకపోయాడు .

'అందుకేనన్న మాట తమ్ముడు తాగుడికి బానిసైంది...' తన్లో తాను గొణుక్కున్నాడు.

"ఇదిగో... ఈ విషయం మరెవ్వరితో

నూ అనద్దు! మనకూ్కడా తెలీనట్టే వుండాలి... అర్థమైందా?'' గుద్దు రుము తూ లలిత ముఖంలోకి చూశాడు వాసుదేవ రావు.

బంగారంలాంటి తమ్ముడి భవిష్యత్తు బుగ్గిపాలైనందుకు నిత్యమూ మథనపడసాగే డు.

''మీ ఆలోచనకు అంతూపొంతూ వుం డదు... వేన్నీళ్ళుతోడేను!... రండి స్నానం చేద్దురుగాని...'' అంటూ లలిత కేకేయటం తో గతంలోంచి ప్రస్తుతంలోకొచ్చాడు వాసు దేవరావు.

** ** **

ప్రైవేటు కంపెనీలో సేల్సుమెన్‌గా చేరిన వాసుదేవరావు ఏడాది క్రితం బ్రాంచి మేనేజరు పదవిని చేజిక్కించుకోగలిగేడు.

ఆరువేల జీతం... ఫ్రీ రెసిడెన్సు... ఇంట్లో టెలిఫోను... ఫ్రిజ్... కలర్ టి.వి... బాంకులో పాతికవేలకుపైగా బేల న్సు... తన కింద పాతికమంది పనిచేసే వాళ్ళు... ఇదీ ఈనాటి వాసుదేవరావు స్టేటస్సు!!

ఒక్కగానొక్క కూతురికి పెళ్ళి చేశాడు. ఏకైక పుత్రుడు మెడిసన్ చదువుతున్నాడు.

అప్పుడప్పుడు తనకు లలితకు మధ్య కోల్డువార్ చేసుకుంటున్నా... ఇద్దరిదీ అన్యో న్య దాంపత్యమనే చెప్పాలి!

ఆ రోజు మేరేజ్‌డే! శ్రీమతితో సినిమా ప్రోగ్రాం పెట్టుకున్న వాసుదేవరావు సాయంత్రం అయిదు కొట్టకముందే ఇంటి కొచ్చాడు.

''లలితా... లలితా... నే వచ్చేశాను! నువ్వు రెడీఏనా?'' వస్తూనే బెడ్‌రూమ్ వేపు చూస్తూ కేకేశాడు.

చమర్చిన కళ్ళతో ఎదురొచ్చిన భార్యని చూసి విస్తుపోయాడు.

''ఎందుకలా వున్నావ్?''

పైట కొంగుతో కళ్ళొత్తుకుంటూ ''మ నం వెంటనే బయల్దేరి వెళ్ళాలి...''

## మినిష్టర్!



''ఎందుకలా తాగుతావురా! ఈ అలవాటే లేకుండా ఉంటే నువ్వీపాటికి హెడ్‌క్లర్కు అయ్యుం డేవాడివి కదా?''

''ఎదవ హెడ్‌క్లర్కేమిటి రా. నేను తాగినప్పుడు ప్రైం మినిష్టర్నే అవుతుంటా''

''.....!!!''

– శ్రీకొండ (ఎర్రబోడు)

జీరవోయిన కంఠంతో చెప్పింది.

"అసలేం జరిగింది... ఎందుకా కన్నీరు. .." తరచి అడిగేడు.

"ఆ మహాతల్లి మీ తమ్ముడ్ని మింగేసిం దండీ..." బావురుమంది లలిత.

"అంటే..." విస్మయంతో ప్రశ్నించా డు.

"మరిదిగారు ఆత్మహత్య చేసుకున్నాడని టెలిగ్రాం వచ్చిందండీ..."

తన చెవులను తానే నమ్మలేకపోయాడు.

లిప్తపాటు నోటి వెంట మాటరాని వాసుదేవరావు కుర్చీలో కుప్పకూలిపోయాడు

** ** **

"మనకెందుకొచ్చిన తద్దినం చెప్పండి!? దోవనపోయే వ్యవహారాన్ని నెత్తికి రాసుకుం టా నంటారేమిటీ...?" నొసలు చిట్లిస్తూ దీర్ఘాలు తీస్తూ అంది లలిత.

"అదికాదు లలిత... తమ్ముడెట్లాగూ పోయాడు. పాపం! తల చెడిన మరదల్ని ఆదుకుని ఆమెకో బ్రతుకు తెరువు కల్పించ టం మనధర్మం!!" నచ్చచెప్పే ధోరణిలో మాట్లాడేడు వాసుదేవరావు.

"అసలే ఆ పిల్ల నడవడిక మంచిది కాదేమో?! ఆమె గారితో కాపురం చెయ్యలేకనే మీ తమ్ముడు వురేసుకుని బలవంతాన ప్రాణాలు తీసుకున్నాడు! అన్నీ తెల్సి మనం కొరివితో తలగోక్కోవటం దేనికీ అని..."

"నువ్వు లక్ష చెప్పు... నేను వినదల్చుకో లేదు. బి.ఏ. చదువుకున్న మనదలికి మా ఆఫీసులో వుద్యోగం ఇప్పించాలను కోవటంలో తప్పేముంది!?"

"నలుగురూ మిమ్మల్ని నానారకాలుగా ఆడిపోసుకోరుటండీ? అది మనకు ఏం మర్యాద?"

"చూడు లలితా! మానవతా దృక్పథం తో వ్యవహారించాలనుకున్నా నన్ను ఎవ్వరూ ఆపలేరు. ప్రస్తుతం మా ఆఫీసులో ఓ వేకెన్సీ వచ్చింది. ఆ వుద్యోగం మరదలికి వేయిస్తాను. ఆ తర్వాత ఆ పిల్ల తన బ్రతుకు తాను ధైర్యంగా బ్రతగ్గలుతుంది... " ఇక శ్రీమతితో వాదించి ప్రయోజనం లేదనుకున్న వాసుదేవరావు పేపరు చదవట ంలో మునిగిపోయాడు.

"ఇవ్వాళ వుద్యోగం ఇప్పిస్తారు... రేపు ఆమెగార్ని తెచ్చి ఇంట్లోనే పెట్టుకుంటారు. .." భోజనం వడ్డిస్తూ కటువుగా మాట్లాడి ంది లలిత.

"మతి లేకుండా మాట్లాడకు! పుట్టె డు దుఃఖంలోవున్న సాటి ఆడ మనిషి గురించి ఇట్లాగేనా మాట్లాడేది? పైగా... ఆ పిల్ల నీకు చెల్లెలు... నాకు మరదలు కూడాను! మనం కాకపోతే అండదండల్లేని ఆ వంటరి ఆడ మనిషికి దిక్కెవ్వరు చెప్పు! ఈ విపత్కర పరిస్థితుల్లో మరదలికి ఒక ఆధరవు కల్పించి ఆదుకోవటం మన విద్యుక్తధర్మం..." తెగేసి చెప్పేడు.

భర్త నిర్ణయాన్ని విన్న లలిత నోరు మెదప లేక పోయింది.

** ** **

చెప్పిన మాట నిలబెట్టుకున్నాడు వాసు దేవరావు. మరదలు మనోరమకి తన ఆఫీసులోనే 'క్లార్క్' వుద్యోగం

ఇప్పించాడు.

చూస్తుండగానే కాలం వేగంగా గడిచిపో తోంది. ఉద్యోగంలో మొన్నమొన్న చేరిన మనోరమ అప్పుడే ఆరు జీతాలు తీసుకుంది . ఆరు నెల్ల సర్వీసు పూర్తి చేసింది.

ఈ ఆరునెల్ల సర్వీసు పూర్తి చేసింది.

ఈ ఆరు నెలల కాలంలో మనోరమలో ఎంతో మార్పు కొట్టొచ్చినట్టు కన్పించింది వాసుదేవరావుకి.

ఆఫీసు లోపల బయట తనతోకూడా ముభావంగ మాట్లాడటం గమనించాడు. తనకై తాను పలుకరించినా క్లుప్తంగా జవాబి వ్వటం... కేవలం అడిగిన మాటకి సమాధా నం చెప్పటం చూస్తూ లోలోపలే ఆశ్చర్యపో తున్నాడు.

ఆఫీసులో తోటి వాళ్ళతోగతాన్ని మర్చి పోయి నవ్వుతూ తుళ్ళుతూ మాట్లాడటం. .. తీరా తనతో మాట్లాడేటప్పుడు అంటీ పట్టనట్టు వుండటం! ఏమిటీ విచిత్రం?

అయినా, తానుకూడా బెట్టు సరిగ వ్యవహారిస్తూనే వచ్చాడు.

ఇప్పుడు మనోరమ ఒంటరి ఆడది!

ఒంటరి ఆడది... అందునా... విధవరా లైన స్త్రీపట్ల మగవారిలో కన్పించేది చులకన భావం! ఏమిటీ విపరీత ధోరణి?

అండదండలులేని స్త్రీ అని తెలిస్తే చాలు ఎలాగైనా దగ్గరవాలనే మగవారి తాపత్రం... అందుకోవాలనే ఆరాటం... ఛ!! ఏం మనుష్యులు?

చిరునవ్వులు చిందించటం... ఆప్యాయ త ఒలకబొయ్యటం... బాష్! అంతా నాటకం!!

ఆఫీసులో పుకార్లు మొదలైనాయ్!

ఏకౌంటెంట్ మనోరమను బుట్టలోవే సుకున్నాడనే అపవాదు అందరి నోళ్ళల్లో నానటం కర్ణాకర్ణికగ వాసుదేవరావు దృష్టికి కూడా వచ్చింది.

ఆఫీసులో బొట్టు లేకుండా కన్పించే మనోరమ... బైటికెళ్ళగానే లేడీస్ బ్యాగ్‌లో ంచి బొట్టుతీసి నుదుటన పెట్టుకోవటం అందరికీ తెల్సిన విషయమే!

## జాతకరాణి!



జాతకాలు చెప్పే వ్యక్తి వృద్ధుడుగా ఉంటాడు. పంచె కట్టుకుని, పిలక పెట్టుకుని ఉంటాడు. అలా కాకుండా సెక్సీగా, తమ దగ్గరికి మళ్ళీ మళ్ళీ రప్పించుకునే ఉంటున్నారుఫ

వెస్టర్న్ కంట్రీస్‌లో జాతకాలు చెప్పే జవ్వనులు చక్కటి బట్టలు ... ఉన్న ఈ యువతి చెప్పేది ఏమిటో అది ఎంతదాకా నిజమోకానీ ఆమె దగ్గరికి ( ... ) వచ్చే వాళ్ళు మాత్రం వేల సంఖ్యలోనే ఉంటున్నారు.

—శాలి

ఎందుకీ నటన? ఎవరికోసం?

అయ్యోపాపం తమ్ముడి భార్యగ దాని కష్టాలు చూడలేక తాను ఆదుకుని వుద్యోగం తన ఆఫీసులోనే ఇచ్చాడు. ఆమెపట్ల సానుభూతి చూపించాడు. ఆమె బ్రతుక్కో మార్గం ఏర్పాటు చేశాడు.

భర్త ఎడబాటుకి... ప్రేమకు దూరమైన వంటరి ఆడది మనోరమ! ఆమె చుట్టూ వలపన్నుతున్న మగవాళ్ళు... ఏమిటీ తమాషా?

లలితకు తన మీద అనుమానం! తన ప్రవర్తనపట్ల విశ్వాసం వున్నప్పటికీ ప్రతి స్త్రీలో వుండే స్వభావసిద్ధమైన ఈర్ష్య అసూయ ద్వేషాలు లలితలోనూ వున్నాయ్!

ఇంతటి నిష్ఠాగరిష్ఠుడైన వాసుదేవరావులో కూడా చిత్రమైన ధోరణి!

మనోరమ అంటే తనకూ ఇష్టమే! రాను రానూ వాసుదేవరావులో ఆలోచనా సరళి వక్రగతి పట్టటం... మనోరమను దక్కించుకోవాలనే ఆరాటం... మనసును పీక్కు తిననారంభించింది.

ఎవరో ముక్కూ ముఖం తెలీని మగాడు మనోరమకి దగ్గరవాలని కోరుకుంటున్నప్పుడు... తనకు దగ్గర బంధువు... అందునా మరదలు... పైగా ఆమెను అన్ని విధాలుగా ఆదుకుని ఓ దారి చూపించిన తాను ఆమెపై మోజు పెంచుకోవటంలో తప్పులేదన్పించింది.

కానీ.... అందలోనే ఏ ఆలోచన తప్పు అని హెచ్చరిస్తున్నట్టు ఎవరో చెంపమీద కొట్టినట్టు ఫీలవుతున్నాడు వాసుదేవరావు.

మనోరమను ఆదుకోవటం... వుద్యోగం తన ఆఫీసులోనే ఇప్పించటం బొత్తిగా ఇష్టంలేదు లలితకు! తనను అనేక కోణాల్లోంచి అనుమానపు చూపుల్తో గమనిస్తోంది భార్య!!

అయినా ఈ వయసులో తనకు ఇలాంటి ఆలోచనేమిటి? మనసుని అదుపులో పెట్టుకోవటానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. కళ్ళెం తెంచుకు పరుగెత్తే కోరికల్ని బలవంతాన మనసులోనే అణచుకుంటున్నాడు.

పొరపాటున కూడా పరాయిస్త్రీని కన్నెత్తి చూడనితాను ఇప్పుడు మనోరమ గురించి తప్పుగా ఆలోచించటం నేరంగ తోచింది.

ఆఫీసులో ఎకౌంటెంట్ క్కూడా భార్యా పిల్లలున్నారు. అలాంటి వాడి వలలో మనోరమ ఎందుకుపడ్డట్టు? పైగా ఎకౌంటెంట్ గురునాథం పట్టి బ్రూట్. తిరుగుబోతు... తాగుబోతు... పోయిపోయి మనోరమ అలాంటి ఇడియట్ వలలో చిక్కుకోవటమా?

ఎకౌంటెంట్‌కి ఎలాగైనా బుద్ధి చెప్పాలన్పించింది! కానీ ఎట్లా? అసలు తప్పంతా మనోరమ దేనేమో?

ఆ రోజు ఆఫీసు వదలగానే నేరుగా మరదలి ఇంటికి వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు.

వీధి వాకిలి తలుపులు బార్లగ తెరిచివున్నాయ్. అప్పటికే చీకటి పడ్డది.

మెల్లగా ఇంట్లోకి అడుగుపెట్టాడు వాసుదేవరావు. పక్కనే వున్న బెడ్ రూములోకి తొంగిచూశాడు.

బెడ్ మీద వెల్లకిలా పదుకుని వీక్లీ చదువుతున్న మనోరమ కన్పించింది. ఆమె ముఖాన బొట్టు... తల్లో మల్లె చెండు చూచి నిర్ఘాంతపోయాడు.

ఏమిటీ విపరీతం? ఎందుకీ నాటకం?

వాసుదేవరావుని క్రీగంట గమనించిన మనోరమ చివాలున బెడ్‌మీద నుంచి లేచింది.

''రండి బావగారూ...'' తత్తరపాటుతో ఆహ్వానించింది.

''మనోరమా! నీ వ్యవహారం నాకు బొత్తిగా నచ్చలేదు. నీ అలంకరణ చూస్తూ నీ గురించి ఏమని వూహించుకోవాలో నాకు అర్థం కావటంలేదు...'' కూర్చుంటూ అన్నాడు.

వడివడిగ కిచన్లోకెళ్ళి కాఫీ తెచ్చి అందించింది.

''నువ్వు కావాలనుకుంటే హాయిగా మరో వ్యక్తి నెవరినైనా పెళ్ళి చేసుకో! ఎవ్వరూ అభ్యంతర పెట్టరు. కానీ... నువ్విలా...? అర్థోక్తిలో ఆగేడు.

మనోరమ కంటి నుంచి నీరు ధారాపాతంగ వర్షించింది. వెక్కివెక్కి ఏడ్చింది.

పరిస్థితి అర్థం కాలేదు వాసుదేవరావుకి.

''అందరూ... చివరికి మీరు కూడా నన్ను లపార్థం చేసుకున్నారు. నన్ను గురించి ఇంటాబైటా అంతా తక్కువగా అంచనావేశారు. కానీ... నా భర్త నాతో బ్రతికినన్నాళ్ళూ అయిష్టంగా కాపురం చేసినా... నన్ను హింసించినా... చివరికి ఆయన కన్ను మూసి ఏ లోకాన వున్నా... భార్యగా వారి అనుబంధాన్ని మర్చిపోలేకనే... ఇంకా వారు బ్రతికి వున్నారనే భ్రమతో... ఇంటికి రాగానే... ఇలా... ముత్తైదువుగా అలంకరించుకుని... వారినే మనసులో ఆరాధిస్తూ స్మరిస్తూ కుమిలిపోతూ... గుండె రాయి చేసుకుని... అల్ప సంతోషిలా బ్రతుకుతున్నాను. నేనొక ప్రాణమున్న జీవచ్ఛవాన్ని నాలో ఎలాంటి కోరికలూ లేవు. నా శరీరం ఆత్మ పవిత్రమైంది బావగారూ... నన్ను నమ్మండి... దేవుడి మీద ప్రమాణం చేసి చెప్తున్నాను...'' వలవలా ఏడ్చింది.

తన చెవులను తానే నమ్మలేకా శిలా ప్రతిమలా నిల్చుండిపోయాడు వాసుదేవరావు.

